ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక



**దసరా శుభాకాంక్షలు**

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు ప్రభాత ఉదయం దసరా శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున ఆదివారం పత్రిక వెలువడదు. పునఃదర్శనం సోమవారం.

- మేకల దామోదర్ రెడ్డి
ఎడిటర్, ప్రభాత ఉదయం

సంపుటి: 2 | సంచిక: 184 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 12 అక్టోబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

### లక్షల కోట్లు అప్పులు చేసినా

# టీచర్ల నియామకం చేపట్టలే

### 5 వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కేసీఆర్

పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు విస్మరించారు
అందరికీ సమాన విద్య అందించాలన్నదే సర్కార్ లక్ష్యం
కొందుర్గు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సీఎం రేవంత్ రెడ్డి



రంగారెడ్డి, అక్టోబర్ 10 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల పాఠశాలలను మూసేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల ..మిగతా 2లో

### తిరుచ్చి ఎయిర్‌పోర్టులో సేఫ్‌గా ల్యాండైన

# ఎయిరిండియా విమానం

### 141 మంది ప్రయాణికులు సురక్షితం



చెన్నై, అక్టోబర్ 10 (ప్రభాత ఉదయం): తిరుచ్చి ఎయిర్‌పోర్టులో ఎయిరిండియా విమానం సేఫ్‌గా ల్యాండైంది. శనివారం సాయంత్రం తిరుచ్చి ఎయిర్‌పోర్టు నుంచి విమానం షార్జా వెళ్లేందుకు టేకాఫ్ కాగా, కాసేపటికే సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో రెండు గంటల పాటు గాల్లోనే విమానం చక్కర్లు కొట్టింది. అనంతరం పైలట్లు సురక్షితంగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానం ..మిగతా 2లో



# సొంతూళ్లకు నగర ప్రజల ప్రయాణం

### రద్దీగా మారిన రహదారులు

**ఖాళీ అవుతున్న రాజధాని నగరం**

**దొంగల కదలికలపై పోలీసుల దృష్టి**

హైదరాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలో అతిపెద్ద పండుగ అయిన దసరాకు ప్రజలు సొంతూళ్లకు వెళ్తున్నారు. పండుగకు బంధువులు, స్నేహితులను కలుసుకోవడానికి అవకాశం ఉండటంతో కుటుంబంతో కలిసి ఇంటిబాట పట్టారు. ఆర్టీసీ బస్సులు, సొంత, ప్రైవేటు వాహనాల్లో పట్నం వాసులు పల్లెబాట పట్టడంతో హైదరాబాద్ ఖాళీ అవుతున్నది. దసరా పండగ వేళ.. భాగ్యనగరం నిర్మానుష్యంగా మారింది. పండగ కోసం నగర ప్రజలు స్వస్థలాలకు వెళ్లారు. దీంతో నగరంలోని రహదారులన్నీ బోసిపోయాయి. అలాగే నగరంలోని ఆర్టీసీ బస్సులు సైతం ప్రయాణికులు లేకుండా ఖాళీగా తిరుగుతున్నాయి. దసరా పండగ నేపథ్యంలో వరుసగా సెలవులు రావడంతోపాటు నగర జీవులు.. వారి వారి స్వస్థలాలకు పయనమయ్యారు. మరోవైపు నవరాత్రుల్లో ప్రధాన పండగలు దుర్గాష్టమి, నవమి, దశమిలు గురువారం నుంచి ప్రారంభమవుతున్నాయి. దీంతో బుధవారమే హైదరాబాద్ నుంచి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు ప్రజలు పయనమయ్యారు. దాంతో రైళ్లు, బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఇక హైదరాబాద్ నగరం నుంచి వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుంది. అలాగే దక్షిణ మధ్య రైల్వే సైతం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. దీంతో రాజధాని నుంచి జిల్లాలకు వెళ్లే రోడ్లన్నీ రద్దీగా మారాయి. ఈ క్రమంలో యాదాద్రి జిల్లా చౌటుప్పల్ సమీపంలో ఉన్న పంతంగి టోల్ ప్లాజావద్ద వాహనాలు క్యూకట్టాయి. పండుగ వాహనాలతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి కిక్కిరిసి పోయింది. అదేవిధంగా హైదరాబాద్–వరంగల్ రహదారిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. కాగా, ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ, దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక సర్వీసులను నడిపిస్తున్నాయి. రద్దీకి అనుగుణంగా సర్వీసులను పెంచేందుకు అధికారులు ..మిగతా 2లో



### యురేసియా, వెస్ట్ ఏషియాలో

# శాంతి స్థాపన జరగాలి

### ప్రధాని మోదీ

లావోస్, అక్టోబర్ 10 (ప్రభాత ఉదయం): ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ, రాజకీయ సంక్షోభాల వల్ల.. దక్షిణాసియా దేశాలపై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యురేసియా, వెస్ట్ ఏషియా దేశాల్లో శాంతి, స్థిరత్వం నెలకొనాలని ఆయన ఆశించారు. లావోస్‌లో జరుగుతున్న 19వ ఈస్ట్ ఏసియా సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. యుద్ధ క్షేత్రాల నుంచి సమస్యలకు పరిష్కారాలు దొరకవన్నారు. దక్షిణాసియా ప్రాంతంలో చైనా ప్రాబల్యాన్ని గురించి ప్రస్తావిస్తూ.. స్వేచ్ఛాయుత ఇండో పసిఫిక్ విధానాల వల్ల ఈ ప్రాంతంలో శాంతి నెలకొంటుందన్నారు. దక్షిణ చైనా సముద్రంలో శాంతి, భద్రత, స్థిరత్వం వల్లే.. ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతి ఉంటుందన్నారు. సముద్ర కార్యకలాపాలన్నీ యూఎన్సీఎల్వోఎస్ కు అనుగుణంగా జరగాలని ఆయన కోరారు. నావిగేషన్, ఎయిర్‌స్పేస్‌పై స్వేచ్ఛ ఉండాలన్నారు. ప్రాంతీయ దేశాల విదేశీ విధానాలపై ఆంక్షలు ఉండవద్దు అన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, కానీ విస్తరణపై కాదన్నారు. యుద్ధాలు జరుగుతున్న దేశాల వల్ల .. గ్లోబల్ సౌత్ ప్రాంతంపై ప్రభావం పడుతోందన్నారు. బుద్ధుడి పుట్టిన దేశం నుంచి వచ్చానని, యుద్ధాలు చేసే యుగం ఇది కాదన్నారు.

### టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా

# నోయెల్ టాటా నియామకం



న్యూఢిల్లీ, అక్టోబర్ 10 (ప్రభాత ఉదయం): టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయెల్ టాటా నియమితులయ్యారు. పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా బుధవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయెల్‌ను ఎన్నుకుంటూ ట్రస్ట్ బోర్డుల సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. టాటా గ్రూప్‌ను హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ నిర్వహిస్తోంది. అందులో టాటా కుటుంబంతో అనుబంధం ఉన్న ఐదు ట్రస్టులు ఉన్నాయి. ఇందులో కీలకమైనవి రెండు. అది సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్. మరొకటి సర్ రతన్ టాటా ట్రస్ట్. టాటా సన్స్‌లో ఈ రెండింటికి ఎక్కువగా వాటాలున్నాయి. ఈ రెండు ట్రస్టులకు కంపెనీలో దాదాపు 52 శాతం వాటా ఉన్నది. ఐదు ట్రస్టులకు కలిపి టాటా గ్రూప్ హోల్డింగ్స్ కంపెనీలో మొత్తం 67శాతం వాటా ఉన్నది. రతన్ టాటా చనిపోయే వరకు ..మిగతా 2లో

### భారత సైనికులున్న ఐరాస శాంతి స్థావరంపై

# ఇజ్రాయెల్ కాల్పులు




### భద్రతపై ఆందోళన

బీరూట్, అక్టోబర్ 10 (ప్రభాత ఉదయం): ఇతర దేశాలతోపాటు భారత సైనికులున్న ఐక్యరాజ్యసమితి శాంతి స్థావరంపై ఇజ్రాయెల్ ఆర్మీ కాల్పులు జరిపింది. ఈ సంఘటనలో అక్కడ మోహరించిన ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో శాంతి పరిరక్షకుల భద్రతపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఐరాస ప్రాంగణాలను గౌరవించాలని ..మిగతా 2లో

### సమగ్ర కులగణనపై

# తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత ఉదయం): తెలంగాణలో సమగ్ర కులగణనపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ అసెంబ్లీ ఇప్పటికే ఈ కులగణనకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, శుక్రవారం సమగ్ర కులగణనకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సర్వేను ఇంటింటి కుటుంబాల రిజిస్ట్రేషన్ ద్వారా నిర్వహించనున్నట్లు జీవో విడుదల చేసింది. ఈ సర్వేను ప్రణాళికశాఖకు అప్పగిస్తూ, ముఖ్య కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సర్వేను 60 రోజుల్లో పూర్తి చేయాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సమగ్ర కులగణన ద్వారా రాష్ట్రంలో నివసిస్తున్న ప్రజల వాస్తవ స్థితిగతులు, వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించడం ముఖ్య ఉద్దేశం. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించడానికి ఈ కులగణన కీలకమైనది. ఈ ప్రక్రియ ..మిగతా 2లో

# లక్షల కోట్లు అప్పులు చేసినా టీచర్ల నియామకం చేపట్టలే

**మొదటి పేజీ తరువాయి...**



కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చాడే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బుర్రా వెంకటే శం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తు చేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాల లను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేం డ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా అందరికీ విద్య



## విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
## ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
## లక్ష్మీపురంలో గురుకులానికి శంకుస్థాపనలో భట్టి

ఖమ్మం, అక్టోబర్ 11 (ప్రభాత ఉదయం): కుల, మతాలకు అతీతంగా అందరినీ సమన్వయపరుచుకుంటూ ముందుకెళ్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని వర్గాల వారి కోసం విద్యా బుద్ధులు నేర్పేందుకు నాంది పలికామన్నారు. చదువు, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని లక్ష్మీపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ ఏడాది సమీకృత గురుకులాలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిదేది లేదు. వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల భవనాలు పూర్తి కావాలి. వీటిలో సకల సౌకర్యాలు పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ విద్యావిధానం నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. విద్యాసంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఒక్కటి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో మత సామరస్యం పెరుగుతుందని అన్నారు. కొందరు ప్రభుత్వాన్ని అవమానించటమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో విద్యార్థులకు భోదన అందిస్తామని.. సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం కోసం ఈ ఏడాదికి రూ.5వేల కోట్లు కేటాయించామని అన్నారు భట్టి విక్రమార్క. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకి శంఖుస్థాపన చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కులం ,మతం పేరు మీద గురుకులాలు ఏర్పాటు చేశారని.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా అందరూ కలిసి ఒక్క దగ్గర చదువుకుంటారని అన్నారు. రాష్ట్ర ,దేశ నిర్మాణానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 25 వేల పాఠశాలలో రూ. 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని అన్నారు.



# తిరుచ్చి ఎయిర్‌పోర్టులో సేఫ్‌గా ల్యాండైన ఎయిరిండియా విమానం

**మొదటి పేజీ తరువాయి...**

సేఫ్‌గా ల్యాండ్ కావడంతో 141 మంది ప్రయాణికులతో పాటు ఎయిర్‌పోర్టు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. విమానాన్ని సేఫ్‌గా ల్యాండ్ చేసిన పైలట్లకు ప్రయాణికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విమానం చక్రాల హైడ్రాలిక్ వ్యవస్థ విఫలం కావడంతోనే పైలట్లు ఎమర్జెన్సీ ప్రకటించారు. ముందస్తు జాగ్రత్తగా తిరుచ్చి ఎయిర్‌పోర్టులో అధికారులు అంబులెన్స్‌లు సిద్ధం చేశారు. పారామెడికల్ సిబ్బందితో పాటు డాక్టర్లను అందుబాటులో ఉంచారు. మొత్తానికి ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# భారత సైనికులున్న ఐరాస శాంతి స్థావరంపై ఇజ్రాయెల్ కాల్పులు

**మొదటి పేజీ తరువాయి...**

ఇజ్రాయెల్‌కు సూచించింది. ఐరాస శాంతి పరిరక్షణ మిషన్‌లో భాగంగా లెబనాన్‌లో సుమారు 600 మంది భారతీయ సైనికులు ఉన్నారు. అయితే దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ సైనిక బలగాలు దాడులు చేస్తున్నాయి. కాగా, లెబనాన్ సరిహద్దులోని ఐక్యరాజ్యసమితి మధ్యంతర దళం (యూఎన్ఐఎఫ్ఐఎల్) ఉన్న నఖౌరా ప్రధాన కార్యాలయం, ఆ సమీపంలో ఇజ్రాయెల్ ఆర్మీ కాల్పులు జరుపుతున్నది. గురువారం నాటి దాడుల్లో ఐరాస శాంతి స్థావరంలోని వాచ్ టవర్ ధ్వంసమైంది. ఈ సంఘటనలో ఇద్దరు సైనికులు గాయపడినట్లు యూఎన్ పేర్కొంది. గాయపడిన సైనికులను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్ కాల్పుల నేపథ్యంలో శాంతి పరిరక్షకుల భద్రతపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. 'బ్లూ లైన్ వెంబడి క్షీణిస్తున్న భద్రతా పరిస్థితిపై మేం ఆందోళన చెందుతున్నాం. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. ఐరాస శాంతి ప్రాంగణాల భద్రతను ఉల్లంఘించకూడదు. వాటిని అందరూ గౌరవించాలి. శాంతి పరిరక్షకుల భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలి' అని పేర్కొంది.

# టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయెల్ టాటా నియామకం

**మొదటి పేజీ తరువాయి...**

టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్‌గా కొనసాగారు. ప్రస్తుతం ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయెల్ టాటా నియమితులయ్యారు. ఇక టాటా ట్రస్ట్స్ చైర్మన్‌పై 13 మంది ట్రస్టీలు ఏకాభిప్రాయం తీసుకున్నారు. వారంతా నోయెల్ టాటానే టాటా ట్రస్ట్‌ల చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. తాజా పరిణామంతో సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌కు 11వ చైర్మన్‌గా.. సర్ రతన్ టాటా ట్రస్ట్‌కు ఆరో చైర్మన్‌గా నోయెల్ టాటా నియమితులయ్యారు. నోయెల్ టాటా.. రతన్ టాటా సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన టాటా గ్రూప్‌తో 40 సంవత్సరాలుగా అనుబంధం ఉన్నది. కంపెనీలోని బోర్డుల్లో వివిధ హోదాల్లో పని చేశారు. ట్రెంట్, టాటా ఫైనాన్షియల్ లిమిటెడ్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌లకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. టాటా స్టీల్ అండ్ టైటాన్ కంపెనీ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్‌గా.. సర్ రతన్ టాటా ట్రస్ట్, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ బోర్డుల్లో ట్రస్టీగా ఉన్నారు. టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆగస్ట్ 2010 నుంచి నవంబర్ 2021 సేవలందించారు. ఆయన పదవీకాలంలో కంపెనీ టర్నోవర్‌ను 500 మిలియన్ డాలర్ల నుంచి 3వేల బిలియన్లకు పెంచారు.

# సమగ్ర కులగణనపై తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

**మొదటి పేజీ తరువాయి...**

ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అవకాశాలను రూపొందించుకోనున్నది. తద్వారా, కులగణన ద్వారా సమాజంలోని అందరికీ సమానమైన అభివృద్ధిని అందించడానికి ముఖ్యమైన దిశగా అడుగు వేయబడింది. ఈ కులగణన ముఖ్యంగా న్యాయమైన విధానం ద్వారా సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలకు నిధులను కేటాయించడానికి ఉపయోగపడనుంది, ఇది రాష్ట్రంలోని పేద వర్గాలకు మరియు పునరావాస పథకాలకు మరింత సహాయపడుతుంది.

# సొంతూళ్లకు నగర ప్రజల ప్రయాణం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రణాళిక సిద్ధం చేశారు. త్యేక బస్సుల్లో సుమారు మూడు లక్షలకు పైగా ప్రయాణికులు తమ స్వస్థలాలకు క్షేమంగా చేరుకున్నట్లు ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా సర్వీసులు నడిపిస్తున్నామంటున్న యంత్రాంగం, 13, 14 తేదీల్లో తిరుగు ప్రయాణానికి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడిపించనున్నారు. అయితే మరిన్ని అదనపు సర్వీసులు నడపాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు. పిల్లాపాపలతో ఊరెళ్లాలంటే గంటల కొద్దీ రోడ్లపై నిరీక్షించాల్సి వస్తున్నదని వాపోతున్నారు. ఇంకోవైపు విజయవాడ, బెంగళూరు, వరంగల్ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద బస్సులు, ప్రైవేట్ వాహనాలు భారీగా బారులు తీరాయి. మరోవైపు రైళ్లలో, ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రయాణికులు.. ప్రైవేట్ బస్ సర్వీసులను ఆశ్రయిస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ బస్ సర్వీస్ ఆపరేటర్లు టికెట్ రేట్లను భారీగా పెంచేశారు. దీంతో తప్పని సరి పరిస్థితుల్లో ప్రయాణికులు.. ప్రైవేట్ బస్సును ఆశ్రయిస్తున్నారు. మరోపైపు దసరా నేపథ్యంలో అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఇవి ఈ నెల 14వ తేదీతో ముగియ నున్నాయి. దాంతో నగరాన్ని విడిచి వెళ్లిన వారంతా మంగళ, బుధవారాల్లో మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం కానున్నారు. దీంతో హైదరాబాద్ నగరంలోని రహదారులు మళ్లీ ప్రయాణికులతో కిక్కిరిసి పోనుంది. మరోవైపు పండగ వేళ.. ఇళ్లకు తాళాలు వేసి అంతా ఊర్లకు వెళ్లపోతున్నారు. ఈ నేపథ్యంలో దొంగలు హల్‌చల్ చేసే అవకాశముంది. ఎందుకంటే.. గతేడాది గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీగా చోరీ కేసులు ఈ సమయంలోనే నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో నగరంలోని మూడు కమిషనరేట్ పరిధిలో పోలీసులు ప్రణాళికలు సిద్దం చేశారు. అందులోభాగంగా నైట్ పెట్రోలింగ్ పెంచారు. గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలు, వ్యక్తిగత గృహాలపై నిరంతరం నిఘా పెట్టారు. అలాగే గతంలో చోరీల కేసులో అరెస్టయి.. జైలు నుంచి విడుదలైన పాత నేరస్తుల కదలికలపై సైతం పోలీసులు గమనిస్తున్నారు. ఇక గతేడాది ఏ ప్రాంతాల్లో చోరీలు అధికంగా జరిగాయో గమనించిన పోలీసులు.. ఆయా ప్రదేశాల్లోని ప్రజలు అప్రమత్తం చేశారు. ఆ పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే.. వెంటనే పోలీసులకు సమాచారం అందివ్వాలని సూచించారు. అదే విధంగా ఆ ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను సైతం నిరంతరం పర్యవేక్షించేలా పోలీసులు చర్యలు చేపట్టారు.

# మార్కెట్లలో దసరా సందడి



కిటకిటలాడుతున్న గద్వాల మార్కెట్



గుమ్మడి కొనుగోలు చేస్తున్న దృశ్యం



మార్కెట్‌లో పూలు విక్రయిస్తున్న

## కిటకిటలాడిన షాపింగ్‌మాల్‌లు, వస్త్ర దుకాణాలు
## ఆకాశాన్నంటిన పూలు, గుమ్మడికాయలు, పూజా సామగ్రి ధరలు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం)జిల్లావ్యాప్తంగా పట్టణాలు, మండల కేంద్రాల్లో శుక్రవారం దసరా సందడి నెలకొన్నది. షాపింగ్‌మాల్‌లు, పూలు, పండ్లు, గుమ్మడికాయలు దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. జిల్లాకేంద్రమైన గద్వాలలో పాతబస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు రోడ్డుకు ఇరువైపులా పూలు, గుమ్మడికాయల దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. పండుగ నేపథ్యంలో రేట్లు విపరీతంగా పెంచేశారు. సాధారణ రోజుల్లో బంతి పూలు కిలో రూ.60 నుంచి రూ.80 ధర పలుకుతాయి. ప్రస్తుతం బంతిపూలు కిలో రూ. 120 వరకు విక్రయిస్తున్నారు. మామూలు రోజుల్లో చామంతి కిలో రూ.400 కాగా.. రూ.600కు విక్రయించారు. సాధారణ రోజుల్లో రూ. 75 పలికే గుమ్మడికాయలను రూ.120కి విక్రయిస్తున్నారు. తప్పనిసరి కావడంతో ధరలు పెంచినా వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు.

### గద్వాలలో దసరా సందడి

ఆయుధ పూజ, దసరా పండుగ పురస్కరించుకుని గద్వాలలో పూలు, పండ్ల ధరలు ఆకాశాన్ని తాకాయి. పండుగ సామగ్రి కొనుగోలు చేయడానికి పట్టణ, గ్రామీణ ప్రజలు పెద్ద ఎత్తున మార్కెట్లకు తరలివచ్చారు. ఇదిలా ఉంటే నెల రోజులు పడిపోయిన పూల ధరలు దసరా సందర్భంగా అమాంతం పెరిగాయి. దుస్తులు, కిరాణా షాపులు, షాపింగ్ మాల్స్, మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. డ్రెస్సులు, పండగ సామాను కొనుగోలు చేస్తూ జనం బిజీబిజీగా ఉన్నారు. పండగకు స్వగ్రామాలకు తరలివచ్చే, ఇతర ఊర్లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండ్‌లు కిక్కిరిసిపోతున్నాయి. శనివారం విజయ దశమి కావడంతో గురువారం, శుక్రవారాలలో గద్వాల పట్టణంలో జోరుగా క్రయ విక్రయాలు జరిగాయి.

# వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

కొత్తకోట, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం) మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు దరి చేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వనపర్తి జిల్లాకలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కొత్తకోట మండలంలోని కానాయపల్లి గ్రామంలో పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ బారిన పడిన వారి ఇంటిని సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రమ్ములు లేదా కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత గురించి ఆశా వర్కర్లు అవగాహన కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో ఫీవర్ సర్వే వివరాలను పరిశీలించారు. గ్రామంలో దోమల బెడద తగ్గించేందుకు ఫాగింగ్ చేయాలని పంచాయతి కార్యదర్శికి సూచించారు. అంతకుముందు కొత్తకోటకు మంజూరు అయిన 50 పడకల ఆస్పత్రి కోసం తహసీల్దార్ తో కలిసి గుంపుగట్టు సమీపంలో స్థల పరిశీలన చేశారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సందర్శన

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, అవసరమైన మందుల్ని సీడీఎస్ నుంచి తెప్పించాలని వైద్యాధికారులకు సూచించారు. కొత్తకోట, మున్సిపాలిటీ కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆస్పత్రుల్లోని ఈడిడి, ఒపి రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఐపీ, డెలివరీ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఐపీ వార్డులో చికిత్స పొందుతున్న గర్భిణులకు హిమోగ్లోబిన్ మెరుగుదల కోసం మంచి ఆహారాన్ని తీసుకోవాలని జాగ్రత్తలు చెప్పారు. రోగులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల డెలివరీల వివరాలను అడిగిన కలెక్టర్ మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుకేషినివిశ్వేశ్వర్, డిఎం హెచ్ఓ సాయినాథ్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ సింగ్, మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్,తాసిల్దార్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు రాములు యాదవ్, చీర్ల నాగన్న సాగర్, తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అంద చేస్తున్న నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటేష్ తదితరులు

## నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో జరిగిన బతుకమ్మ పోటీలలో మొదటి బహుమతి గెలుచుకున్న ఎస్. శ్యామల

బుద్వేల్, అక్టోబరు11(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో శుక్రవారం సాయంత్రం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేష్ , కోశాధికారి జి. వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. మొదటి బహుమతి ఎస్ శ్యామల, ద్వితీయ బహుమతి ఎస్ మేఘన, తృతీయ బహుమతి డాక్టర్ అరుణ జ్యోతి లు గెలుచుకున్నారు.



## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

గద్వాల్, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం)పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ , షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వో కు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూడనమ్మకాలు, ఇతర సామాజిక %జ%లు అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను, సైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్, మత్తు పదార్థాల సేవనం వాటి అనర్థాలు పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 20 లోపు జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలోని పీఆర్ఓ సెక్షన్ నందు ఇవ్వాల్సి వుంటుందని మరిన్ని వివరాల కోసం 8712661828 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విధ్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పిలుపునిచ్చారు.



## అత్తాపూర్‌లో బతుకమ్మ వేడుకలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లో మహిళలు బతుకమ్మ వేడుకలను ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. శుక్రవారం మహిళలు సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మలను రూపొందించి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా బతుకమ్మ ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.



హరికిరణ్ గౌడ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న మిత్రులు

## ఘనంగా హరికిరణ్ గౌడ్ జన్మదిన వేడుకలు

### హరికిరణ్ గౌడ్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ చెందిన జి హరి కిరణ్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం హరి కిరణ్ గౌడ్ జన్మదినం సందర్భంగా స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆయన చేత కేకు కట్ చేయించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. హరికిరణ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో కె శ్రీనివాస్ గౌడ్, ఎస్.కె నజీర్ మూల రమేష్ గౌడ్, ఎం సంతోష్, ఏం నిరంజన్ , ఎండి వాజిద్, ఏం గోపాల్ రెడ్డి, పెండ్యాల దశరథ్, ఎం నాగరాజ్ , గాలి వెంకటేష్, డీ మల్లేష్ యాదవ్, ఎల్ నరేష్ కుమార్, ఏ శివకుమార్ యాదవ్, జి రవి కిరణ్ గౌడ్, ఎస్ హనుమంతు నాయక్, దానం అనుమంతు, సిహెచ్ ప్రభాకర్ గౌడ్,తొడ బోయిన నరసింహ, బి రత్నాచారి , శంకర్ చారి,రాజు నాయక్,సాగర్ వెంకటేష్, శ్రీనివాస్ చారి,ఇబ్రహీం ఖాన్ ,సినీ ఆర్టిస్ట్ శివ, తదితరులు పాల్గొన్నారు.




కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు వినతి పత్రం అందచేస్తున్న వై. శ్రీధర్, జి. బాబు రావు లు

## శివరాంపల్లి వివేకానంద కాలనీ శివాలయంకు దారి కావాలి

బుద్వేల్, అక్టోబరు11(ప్రభాత ఉదయం): శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీ వివేకానంద కాలనీ ను అనుకోని ఉద్యాన కళాశాల ఆవరణలో ఉన్న శివాలయం కు వెళ్ళడానికి దారి కావాలని ఆ కాలనీ వాసులు కోరుతున్నారు. ఇదే విషయం గురించి శుక్రవారం కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లో కలసి విజ్ఞప్తి చేశారు. శివరాంపల్లి స్వామి వివేకానంద నగర్ కాలనీ బస్తీ ని ఆనుకుని ఉద్యాన కళాశాల ఆవరణలో ఉన్న శివాలయం కు ఉన్న దారి ని అధికారులు మూసి వేసారని బండి సంజయ్ దృష్టి కి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు. అనిత ఈ శ్రీనివాస్. రంగా రజినీ కాంత్. తనజీ. బలిందర్ తదితరులు పాల్గొన్నారు

## వీసా గడువు ముగిసినా ఇండియాలోనే

బుద్వేల్, అక్టోబరు11(ప్రభాత ఉదయం) బీ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి బండ్లగూడ పీ అండ్ టీ కాలనీ లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎక్కువగా నైజీరియన్స్ ఉండే ప్రాంతంలో పోలీసులు దాడులు నిర్వహించారు విదేశీయుల వీసా, పాస్ పోర్టులను క్షుణ్ణంగా పోలీసులు పరిశీలించారు. వీసా ముగిసినప్పటికీ ఇక్కడే నివాసం ఉంటున్న నైజీరియన్ లేడి ని గుర్తించిన పోలీసులు. ఆమెను హెూమ్ కు తరలించారు.

రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో మహిషాసుర మర్దినీ అలంకరణలో కొలువుదీరిన అమ్మ వారు

రాంబాగ్ దుర్గా భవానీ దేవాలయంలో మహిషాసుర మర్దినీ అలంకరణలో కొలువుదీరిన అమ్మ వారు

## మహిషాసుర మర్దినీగా కొలువుదీరిన అమ్మ వారు

బుద్వేల్, అక్టోబరు11(ప్రభాత ఉదయం): అత్తాపూర్ డివిజన్ రాంబాగ్ శ్రీ దుర్గా భవాని దేవాలయంలో శుక్రవారం జరిగిన చండీయాగం లో హైదర్ గూడ కు చెందిన గంగిడి పుల్లారెడ్డి - నీరజ దంపతులు, జైపాల్ రెడ్డి దంపతులు, శ్రీకాంత్ రెడ్డి లు పాల్గొన్నారు. దేవాలయాల్లో మహిషాసుర మర్దినీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



రాంబాగ్ దుర్గాభవానీ అమ్మ వారి దేవాలయం లో జరిగిన చండీ హెూమం లో పాల్గొన్న గంగిడి నీరజ పుల్లారెడ్డి తదితరులు



బుద్వేల్‌లో బతుకమ్మలతో మహిళలు




బతుకమ్మలను నీటిలో వదులుతున్న యువతులు, మహిళలు



గాంధీనగర్‌లో బతుకమ్మలతో మహిళలు

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో బతుకమ్మ సంబరాలు

బుద్వేల్, అక్టోబరు11(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో గురు, శుక్రవారాలలో బతుకమ్మ సంబరాలు కన్నుల పండువగా జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు.



## కిస్మత్‌పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో దుర్గామాత పూజలు

బండ్లగూడ, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ లో గల విద్యుత్ సబ్ స్టేషన్ లో దుర్గాష్టమి పూజలు ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్ స్పెక్టర్ బాబురావు,లైన్ మ్యాన్ వరప్రసాద్, ఆర్టిజన్ నరసింహ, విష్ణువర్ధన్ రెడ్డి, మీటర్ రీడర్లు నరేష్, సుధాకర్, అజ్మత్, అనిల్, తేజ, కిషోర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





చిన్నచింతకుంట, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం) అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం దామగ్నపూర్ గ్రామంలోని ఎర్రగట్టు వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి , జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి లతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శ్రీకారంచుట్టారు. అనంతరం మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఈ దసరా నిరుపేద విద్యార్థుల విద్యకు అండగా నిలిచే ఆసరాగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు, దశాబ్ధకాలంగా నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ విద్యారంగానికి నూతన జవసత్వాలు కల్పించేందుకు మా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్" ద్వారా తెలంగాణ విద్యారంగంలో ఒక విప్లవానికి నాంది పలికిందని, ఇంతటి గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కష్టపడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ని రాబోయే ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మంత్రి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలను కోరారు. తదనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక్కో దాంట్లో 2,560 మంది విద్యార్థులతో 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకోనున్నారని, పాఠశాలలకు వేర్వేరు బ్లాక్‌లు ఉంటాయని. ప్రతి స్కూల్లో 30 మంది చొప్పున 120 మంది టీచర్లు పనిచేస్తారని. అలాగే.. 5 వేల పుస్తకాలతో అదునాతన లైబ్రరీ, అన్ని తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులతో తరగతి గదులు, అంతర్జాతీయ ప్రమాణాలతో ల్యాబొరేటరీలు.. కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్పోర్ట్స్, క్రికెట్, ఫుట్‌బాల్ మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులు, ఔట్‌డోర్ జిమ్, థియేటర్, ల్యాండ్‌స్కేప్ కోర్టులు వంటి సౌకర్యాలు ఉ ంటాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం వినతి పత్రం అందజేసిన గంటల్లోనే ఇంటిగ్రేటడ్ స్కూల్ ను మంజూరు చేసిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లకు బిజీ షెడ్యూల్ ఉన్న స్కూల్ నిర్మాణ భూమి పూజ కోసం సమయం కేటాయించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఎమ్మెల్యే జియంఆర్ ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వెళ్లే మార్గంలో రహదారిని నియోజకవర్గంలో పలు కీలక రహదారులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు స్వర్ణ సుధాకర్ రెడ్డి, సీతా దయాకర్ రెడ్డి , టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ రెడ్డి , అధికారులు, నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కొత్తకోట, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమంలో కేవలం 500/- రూపాయలకే ఎల్పిజి సిలిండర్ అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు 8వ వార్డు రాఘవేంద్ర కాలనీ , కొత్తకోట లో మహాలక్ష్మి పథకం లో ఎంపికైన లబ్ధిదారుల అందరికి అందజేశారు. సబ్సిడి వ్యత్యాసం మొత్తం ఆన్లైన్ బదిలీ ద్వారా వారి యొక్క బ్యాంక్ అకౌంట్ లో జమ్మ చేయబడుతుందన్నారు. ఈ సందర్భంగా సి డి సి చైర్మన్ గా నియమితులైన పాపయ్య చంద్రశేఖర్ రెడ్డి కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ పిజె బాబు, సి డి సి చైర్మన్ పాపయ్య గారి చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ జె. బోయేజ్ , జిల్లా రైతు సంఘం అధ్యక్షులు బి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి , పోతులపల్లి నరేంద్ర సాగర్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ , పాపయ్య గారి మోహన్ రెడ్డి , మాజీ వార్డు సభ్యులు, గుంత రమణ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ , కె.సాయిలు యాదవ్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు,సుభాష్ , మాజీ వార్డు సభ్యులు, డి. పెంటన్న యాదవ్ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, వి. నాగరాజు , పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, లక్ష్మయ్య బాబాయ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాములు యాదవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కె. బెక్కం రమేష్ సాగర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీకాంత్ సాగర్ , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎజాజ్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు,పి జి సహదేవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, డోల్ మన్యం , కాంగ్రెస్ పార్టీ నాయకులు,కె. బిక్కిం కృష్ణ సాగర్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, వి. నరేందర్ , పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, విజయ్ ,పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, ఎల్లప్ప ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి నీ సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు




## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం)ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన గోవర్ధన్ కుటుంబానికి గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన సహా విద్యార్థులు రూ. 50,000 ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబ సభ్యులు ఆ నగదును గోవర్ధన్ కూతురు విద్య పేరుమీద బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో 1999-2000 ఎస్ఎస్ సి బ్యాచ్ మిత్రులు ఆంజనేయులు రాముడు, మహానంది, వీరేష్ ఫారుక్, వెంకటేష్, రవీంద్ర నాయుడు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులందరికీ వారి కుటుంబ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు




## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం) కేటీ దొడ్డి మండలం చింతలకుంట గ్రామం రైతు వేదిక నందు మహిళ శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఎంవీ ఫౌండేషన్ సహకారంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా బాలికతో భేటీ బచావో భేటీ పఢవో అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ అక్బర్ హాజరై మాట్లాడుతూ... బాలికలకు అంతర్జాతీయ బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు మరియు బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు (విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం)పై, వివక్షతపై అవగాహన పెంచడం , అమ్మాయిలు మరియు అబ్బాయిలు ఇద్దరికీ విద్యను అందించడం చాలా ముఖ్యం. బాల్య వివాహాల వంటి ఆచారాలను అరికట్టడమే కాకుండా సమాజాభివృద్ధికి మార్గం సుగమం చేయడమే బాలికల దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి నర్సింహ మాట్లాడుతూ ముందుగా బాలికలందారికి అంతర్జాతీయ బాలిక దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేశారు మరియు చిన్న వయసులోనే పెళ్లిలు చేయడం చట్ట రీత్యా నేరం అని చెప్పారు, అమ్మాయిలకు 18 సంవత్సరాలు పూర్తిగా నిండిన తర్వాతనే వివాహం చేసుకోవాలని అన్నారు, అయితే ఇలా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కోసం ఈ బాల రక్ష భవన్ ఏర్పాటు చేశారని, బాల రక్ష భవన్ అందిచే సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ నర్సింహ, మాజీ జేపీటీసీ రాజశేఖర్ రెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, మాజీ సింగల్ విండో డైరెక్టర్ రఘు శెట్టి, అగ్రికల్చర్ ఆఫీసర్ నర్సింహులు, ఐసీపీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, ఎంవీ ఫౌండేషన్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, బాలికలు మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## అశోక్ గౌడ్ కూతురు వివాహ వేడుకలకు హాజరైన బిజెపి అగ్ర నాయకులు

శంషాబాద్, అక్టోబర్ 11( ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లే అశోక్ గౌడ్. మాజీ ఎంపీటీసీ రేపల్లె జ్యోతి కూతురు మని చందన వివాహము మనీ కిరణ్ గౌడ్ తో ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ . రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. కూన శ్రీశైలం గౌడ్. బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్. మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్. శ్రీ వర్ధన్ రెడ్డి అందె బాబయ్య. విష్ణువర్ధన్ రెడ్డి. షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్. మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి బీసీ సెల్ అధ్యక్షుడు అనగోనే భాస్కర్ గౌడ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## బాలల హక్కుల పరిరక్షణపై పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 11(ప్రభాత ఉదయం)బాలల హక్కుల పరిరక్షణపై రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ బి.యం. సంతోష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 18 సంవత్సరాల లోపు బాల బాలికలపై లైంగిక వేధింపులు చేయడం నాన్-బేలబుల్ నేరమని, చట్టరీత్యా కఠిన శిక్షలు అమలవుతాయని తెలియజేశారు. బాలలపై ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని వేధింపులకు పాల్పడిన వారిపై తగిన శిక్షలు విధించబడతాయని అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 ప్రకారం లైంగిక వేధింపులకు పాల్పడిన వారికి 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 24 ప్రకారం, 6-14 సంవత్సరాల పిల్లలను పని చేయించడం నిషేధం. 14-18 సంవత్సరాల పిల్లలను ప్రమాదకరమైన పనుల్లో నిమగ్నం చేయడం కూడా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారికి 6 నెలల నుంచి 2 సంవత్సరాల జైలు శిక్ష, 50 వేల రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. 6-14 సంవత్సరాల పిల్లలందరికీ ప్రాథమిక విద్య అందించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(ఎ) ప్రకారం వారి హక్కు అని, పిల్లల ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం 2009 ప్రకారం ఆ పిల్లల విద్యను నిర్దేశిత సమయానికి అందించడం తల్లిదండ్రుల బాధ్యత అని కలెక్టర్ వివరించారు. ప్రాథమిక విద్య అందించడం ప్రభుత్వ కర్తవ్యమేకాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం, 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న ఆడపిల్లల వివాహం, 21 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న మగపిల్లల వివాహం నేరమని అన్నారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి 2 సంవత్సరాల జైలు శిక్ష లేదా 1 లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని అన్నారు. బాల్య వివాహానికి అనుమతి ఇచ్చిన, ప్రోత్సహించిన, నిర్వహించిన వారందరూ నేరస్తులుగా పరిగణించ బడతారని తెలిపారు. 1956 మానవ అక్రమ రవాణా నిషేధక చట్టం ప్రకారం, మనుషులను అమ్మడం, కొనుగోలు చేయడం నిషేధించబడిందని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 ప్రకారం, బానిసత్వం, బలవంతపు భిక్షాటన, వ్యభిచారం కూడా నిషేధితమని అన్నారు. పిల్లల హక్కులు, మహిళల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో సాయం పొందడానికి టోల్-ఫ్రీ నంబర్లు చైల్డ్ లైన్: 1098, %జు=ూూ%: 112, పోలీస్: 100, సఖి: 181 సంప్రదించాలన్నారు. బాలల హక్కులు రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, ప్రతి కుటుంబం, సమాజం, కలిసి కృషి చేయాలని అన్నారు. ఈ చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు ,డిడబ్ల్యూఓ కే.సుధారాణి, తదితరులు,పాల్గొన్నారు.



## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవనీయమైనది

### జే ఎస్ ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు

కొత్తకోట, అక్టోబర్ 11(ప్రభాత ఉదయం) ఈనెల 9వ తేదీన హైదరాబాదులో సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్న కొత్తకోట ఎస్సీ కాలనీకి చెందిన కొండమ్మ - రాములు దంపతుల కుమారుడు నారమన్ నవీన్ కుమార్ ను జే.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.భక్తరాజు, జె.అమృతరాజు మాట్లాడుతూ... సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవనీయమైనదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కన్నా చాలా గొప్పదని చెప్పారు. ఈ సందర్భంగా డీఎస్సీ ఉద్యోగ విజేత నవీన్ కుమార్ ను శాలువాతో సన్మానిస్తూ అందరికీ ఆదర్శప్రాయుడైన భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సతీష్ రాజు, మహిమ రాజు, కర్ణ కుమార్, లెక్చరర్ సంతోష్ రాజు, జూనియర్ లైన్ మెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాలు పాడిన వ్యక్తి అరెస్ట్



కొత్తకోట, అక్టోబర్ 11( ప్రభాత ఉదయం) ఇండ్లల్లో దొంగతనాలు చేస్తూ తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కొత్తకోట పట్టణంలోని విద్యానగర్ కాలనీలో తేదీ 06.10. 2024 నాడు కోమలకల్లా శివ అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం చేయగా సమాచారం మేరకు శుక్రవారం ఉదయం 7 గంటలకు బుడగ జంగం రామకృష్ణ మరియు అతని రెండో భార్య మౌనిక వనపర్తి రోడ్ లో గుంపుగట్టు వద్ద అనుమానాస్పదంగా బైక్ పై వెళుతుండగా ఇద్దరినీ పట్టుబడి చేసి విచారించగా విద్యా నగర్ కాలనీలో మరియు పాలెం గ్రామంలోనీ ఒక ఇంటిలో చేసిన దొంగతనాలను నేరస్తులు చేశా అని ఒప్పుకొనుగా వారి దగ్గర నుండి 1.6 తులం బంగారం, 1.5 కేజీ వెండి ని సీజ్ చేయడం జరిగిందని. సీజ్ చేసిన వస్తువుల విలువ 1,00,350/-(ఒక లక్ష 350 రూపాయలు) ఉంటుందని. దొంగలను రిమాండ్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై మంజునాథరెడ్డి తెలిపారు.



## శంషాబాద్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. తోకల శ్రీనివాస్ రెడ్డి

శంషాబాద్, అక్టోబర్ 11( ప్రభాత ఉదయం) రాజేంద్ర నగర్ నియోజక వర్గ దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలు, అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.బి. నగర్, సాతం రాయి, శంషాబాద్ ఓల్డ్ పోలీసు స్టేషన్, సిద్దెంతి, లో అమ్మవారి మండపాలలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల శు భాకాంక్షలు తెలిపారు. .సద్దుల బతుకమ్మ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు బతుకమ్మ తొమ్మిది రోజుల పాటు జరుపుకునే బతుకమ్మ సంబరాల్లో భాగంగా సద్దుల బతుకమ్మ రంగు రంగుల బతుకమ్మ లను తయారు చేసి తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలను, చాటారు, . అమ్మవారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరు జీవితాంతం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో బాతుకు శ్రీనివాస్, రాహుల్ గాజుల. వంశీ యాదవ్ ,సందీప్, సతీష్, అవ దూత, గణేష్, మధు, బాబు, నని, ఆనంద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.